

ఆకొండి వెంకటరత్నం

# పులి–మేక

అనగనగా ఒక మధ్యాహ్నం ఓ గుమాస్తా గారు, నిత్యావసర వస్తువుల కోసం క్యూలో నిలబడ్డారు. (సెలవు ఎలా సంపాదించారో మరి!)

"మిత్రులారా! ఇల యింకా ఎంత సేపు నిలబడాలో మన ఖాళీ సంచుల కెరుక! మీకు విసుగు పుట్టకుండా ఓ కల చెప్పనా!" అడిగారు గుమాస్తాగారు.

"చెప్పండి" అన్నారు ఒకరు.

"ఇది నేను నిన్న మధ్యాహ్నం ఆఫీసులో ఆకలి కునుకు తీస్తుండగా కన్న కల!.... అది అంధకారారణ్య సామ్రాజ్యం! ఆ రాజ్యంలోని పరిపాలన విధానాలు ప్రసరిస్తాను మెదడుకి పదును పెట్టుకోండి" అంటూ ప్రారంభించి, తాను కన్న కలను ఉన్నదున్నట్టు వర్ణిస్తూ, సభికులకు చెబుతున్నారు గుమాస్తాగారు.

"ఆ అడవి రాజు పేరు వ్యాఘ్రేశ్వరం. ఎత్తయిన మట్టి సింహాసనం మీద కూర్చున్నాడు. (ఆ రాజు పొదుపు ప్రియుడు. బంగారం ఉపయోగించడు.) మహామంత్రి జంబుకం, పక్కనే చేతులు కట్టుకు నించున్నాడు. చుట్టూ సభికులు!....

వ్యాఘ్రేశ్వరం గొంతు విప్పాడు!..

"జంబుకం! ఈ నాటి మన గానా బజానాలు చాలు. పికశ్రీలని, మయూరశ్రీలని ఇళ్లకి పోయి ఇంకా బాగా సాధన చెయ్యమను. లేకపోతే జీతాలు కత్తిరించ బడతాయని చెప్పు."

జంబుకం:- చిత్తం ప్రభూ. (పొమ్మని చెయ్యి ఊపాడు.)

వ్యాఘ్రే:- టైమాట్టే లేదు. ఈ నాటి ముద్దాయిల్ని తొందరగా ప్రవేశ పెట్టించు, శిక్షలు విధించేసి షికారు పోవాలి.

జంబు:- చిత్తం ప్రభూ!... మొదటి ముద్దాయి, మర్కటం.

(భటుడు మూడు సార్లు పిలిచాడు. మర్కటం వచ్చాడు.)

వ్యాఘ్రే:- ఏం నేరం చేశాడు వీడు? మొహం కనిపించకుండా వీడికి ఆ జుట్టేవిటి?

జంబు:- ఈ మర్కటం రెండు నేరాలు చేశాడు ప్రభూ. ఒకటి—నెలకోసారి జుట్టు పూర్తిగా కత్తిరించి ప్రభుత్వానికి సమర్పించాలన్న మన కఠోర శాసనాన్ని ధిక్కరించి యాడాదిగా జుట్టు పెంచేసుకున్నాడు. తద్వారా మనం నల్లమద్ది అరణ్యానికి ఎగుమతి చేస్తున్న, కేశ వ్యాపారానికి తీవ్ర నష్టం సంభవించింది. ఇంక వీడి రెండో నేరం—ఒక అమాయకమైన నెమలి పిల్ల వెంటబడి చెయ్యి పట్టుకుని కన్నుకొట్టాడు.

వ్యాఘ్రే:- ఏదీ ఆ నెమలి పిల్ల?

నెమలిపిల్ల:- ఇక్కడే ఉన్నాను ప్రభూ!

వ్యాఘ్రే:- నువ్వా! ఏయ్ పిల్లా! ఏవిటా బట్టలు కట్టుకోవడం! నూలు మిల్లులకి మన రాజ్యంలో లోటు లేదే! జంబుకం! దీనికి జీవితాంతం కాషాయ వస్త్రాలే శిక్ష! దీని కోటాలో టెర్లిన్ వగైరాలన్నీ తీసి పారెయ్యండి.

నె.పి:- ప్రభూ! ప్రభూ! నేరం చేసింది ఆ కోతిగాడు!

వ్యాఘ్రే:- మాట్లాడావంటే యెముకలు విరుగుతాయి.

మర్కటం:- మా బాగా అయ్యింది నెమలిపిల్లకి! మహా నేరం చేసినట్టు నన్ను రాజుగారి ముందు నించోబెడతుందా!

వ్యాఘ్రే:- నోర్ముయ్.... జంబుకం! ఈ కోతిగాడి జుట్టుకి నైలాన్ తాళ్ళు కట్టి జుట్టంతా వూడొచ్చే దాకా చెట్టుకి వేలాడదీయించు. మళ్ళీ శాసనాధిక్కారం చేస్తే తల తీయించి మ్యూజియంలో పెట్టించు. లాక్కుపొండి.

మర్క:- ప్రభూ .... ప్ర .. (మర్కటాన్ని భటులు లాక్కుపోతారు)

వ్యాఘ్రే:- నెక్స్ట్!

జంబు:- చిత్తం. ఇదిగో ఈ భల్లూకం, చీమ గుండెకాయల వ్యాపారం చెయ్యడానికి ఐదేళ్ళ క్రితం మన దగ్గర్నుంచి లైసెన్స్ పొందాడు. గత నెలలో యాభై వేల గుండెకాయలు ఎగుమతి చేసి, యాభయ్యే నని తప్పుడు లెక్కలు చూపించాడు. పన్నులు ఎగవేశాడు. మన ఉలూక వేగులు, వీడిస్తానన్న లంచానికి లొంగిపోకుండా సాక్ష్యాలతో సహా పట్టుకున్నారు.

వ్యాఘ్రే:- భేష్! విచారణ అనవసరం. తక్షణం వీడి లైసెన్స్ కాన్సిల్ చేయించండి. వీడి రోమాలన్నీ ఎండు తాటాకుల్తో కాల్పించండి. తీసుకు పొండి

భల్లూకం: ప్రభూ! చిన్న మనవి.

వ్యాఘ్రే: మాట్లాడితే పీక తెగుతుంది. ఫో! ....జంబుకం!

జంబు: చిత్తం.

వ్యాఘ్రే; (రహస్యంగా) ఈ మధ్య కమ్మటి ఆవు మాంసం ఎక్కడా దొరకలేదోయ్. పది బస్తాల ఆవు మాంసం మనకి ముడుపు చెల్లించిన వాడికి గుండెకాయల వ్యాపార లైసెన్సు గ్రాంటు చేయించు.

జంబు: చిత్తం చిత్తం! ..ప్ట్....ప్ట్..

వ్యాఘ్రే: ఏమిటి లొట్టలు వేస్తున్నావ్! తరవాత ముద్దాయిని పిలిపించు.

జంబు: ఇదిగో ప్రభూ సిద్ధంగానే వున్నాడు. వీడిపేరు బంగారు పిచికి. నాలుగు రోజుల క్రితం, వందమంది స్వజాతీయులకి నాయకత్వం వహించి మన తాటి తోపులో పళ్ళన్నీ ఆఖరుచేశాడు. అందువల్ల మన తాటితాండ్ర వ్యాపారం ఘోరముగా దెబ్బతింది.

బంగారు పిచిక: ప్రభూ! మేం వెళ్ళిన మాట నిజమేగాని మా కడుపులు నిండడానికి సరిపడినన్నిమాత్రం తిన్నాం. పది పళ్ళు కూడా లేవు మేం తిన్నవి.

వ్యాఘ్రే: పదయినా వందయినా నేరం నేరమే! మట్టిపిచుకకైనా, బంగారు పిచుకైనా శిక్ష సమానమే. జంబుకం! వీళ్ళందర్నీ గాలి రాని గదుల్లో బంధించి యాడాది పాటు పుచ్చిపోయిన పెసలు వడ్డించమను. నెక్స్టు!

జంబు: ఇదిగో ప్రభూ - ఈ రాబందు. మన ఉద్యానికి వెన్నెముకలైన వాన పాములకు చాలా అన్యాయం చేశాడు

వ్యాఘ్రే: 'కుష్కపత్రాల' ఎరువు పంచిపెట్టే ఉద్యోగం కదూ వీడిది?

జంబు: అవును ప్రభూ! తమ ధారణకి నా జోహార్లు! మీటరు ఒక్కంటికి మిల్లీగ్రాము చొప్పున ఎరువు యిమ్మంటే. మొన్న ఒక వానపాముకి పది మిల్లీగ్రాము లిచ్చాడు. ఇదిగో ఈ పక్క నిలబడ్డ పది మంది పాములకీ ఒక్క పిసరు కూడా రాల్చలేదు. ఈ పదిమంది పొలాల్లో పంటల దిగుబడి సగానికి పైగా తగ్గిపోయింది.

వ్యాఘ్రే! ఇంక చెప్పకు. వీడికి బస్తా గొర్రె మాంసం జుర్మానా, ఆరేళ్ళ కఠిన కారాగార వాసం విధించాం. తీసుకుపోండి.

జంబు: ఊఁ తీసుకుపోండి! ....ప్రభూ! ఈ మార్జాలంగాడు, ఆకుక్కుటం జేబు కత్తిరించాడు.

మార్జాలం: ఏం చెయ్యమంటారు ప్రభూ. ఎలుకల్ని చంపకూడదని తమ శాసనం ఎలకమాంసం లేక రాత్రిపూట కళ్ళు మెరిపించడం మానేశాయి. తాటితోపు కాపలా పని పీకిపారేశారు పసులుమాత్రం జేబులు కొట్టుకు బతుకుతున్నాను.

వ్యాఘ్రే: ఉద్ధరించావ్! జంబుకం ఈ మార్జాలం ఆర్నెల్లపాటు మన అంట్లు తోమాలి. తీసుకుపొమ్మను.

జంబు: చిత్తం.

వ్యాఘ్రే: (కోపంగా) చిత్తం, బత్తెం అండంతో సరిపోతూంది. పని కావాలయ్యా పని. త్వరగా యింకోణ్ణి పిలు.

జంబు: చి .... ఇక్కడే వున్నాడు ప్రభూ - కోయిలగాడు. వీడు తీరుబడిగా కూచుని "ఆకలి, ఆకలి — చిగుళ్ళు, చిగుళ్ళు — మావిఁడి చిగుళ్ళు" అంటూ తప్పుడు రాగంలో, తప్పుడు తాళంలో అపస్వర సంగీతం పాడుతూంటే బంధించి తీసుకొచ్చారు.

కోయిల: క్షమించండి ప్రభూ! మావిఁడి పళ్ళు తినితిని తేనె టీగలన్నీ చెప్పినమాట వింటంలేదని తమరు మావిఁడి చెట్లే మన సామ్రాజ్యంలో లేకుండా చేశారు. అప్పట్నించీ నా గొంతు దెబ్బతింది. సంగీతం బళ్ళో ఉద్యోగం ఊడి పోయింది. ఆకలి పెరిగిపోయింది.

వ్యాఘ్రే: నోర్మూయ్! మా ఆస్థాన పికశ్రేష్ఠులంతా నిక్షేపంగా పాడుతూండగా - లేంది నీకే వొచ్చిందా రోగం! రెండు నేరేడు చిగుళ్లు తిని ఏ త్యాగరాజు కీర్తనో, ఏ సినీమా పాటో పాడుకోక 'ఆకలి, ఆకలి' అంటూ అడివంతట్నీ రెచ్చగొడతావా! నీకు పదేళ్ళు కఠినశిక్ష. జైల్లో నీకు వేపాకులే తిండి తీసుకుపొండి. నెక్స్టు.

జంబు: ప్రభూ! ఈ కపోతం, జీతం చాల్లేదని గొడవచేసింది. దాంతో అందరూ పన్లు మానేసి కూచున్నారు.

కపోతం: ప్రభూ! తిండి చాలక ఎగరడానికి శక్తి తగ్గిపోతూంది జీతం పెంచక పోతే మేం బతకలేం.

వ్యాఘ్రే: ఇక్కడి ఉత్తరాలు అక్కడికి పట్టికెళ్ళడం నీకు బరువా! ఏనుగులకి బదులుగా మన దుంగలన్నీ దీన్చేతనే లాగించండి. మొరాయిస్తే ఎలక్ట్రిక్కొరడాలతో బాదండి.

కపోతం: ప్రభూ ప్రభూ-అన్యాయం. ఎలాగో ఈ జీతంతోనే సర్దుకుంటాను

నాకీ శిక్ష రద్దుచెయ్యం!

వ్యాఘ్రేః జంబుకం దీన్ని తొందరగా తీసుకుపొమ్మను - నో రుతూంది.

జంబు: చిత్తం!

వ్యాఘ్రేః అదేవి టి: మన జోరీగ సైనికు ల్నెందుకు బో పెడుతున్నారు?

జంబు: చిత్తం. క్షమించరాని నేరం చేశారు.

వ్యాఘ్రేః మీరే చెప ండిరా జోరీగలూ.

జోరీగలు: (ము క్త కంఠంతో) చిత్తం ప్రభూ! రాత్రంతా పలాకాసి ళాసి వున్నాం. పొద్దున మన తోడేలు సేనాపతి గారు మా సమావేశం చేతులు ఎత్త మన్నప్పుడు కొద్దిగా బ ంచి కునికిపాట్లు పడ్డాం. చేతు లెత్తడం ఆలస్యం చేశాం. దయ చూపించండి ప్రభూ. ఈసారి ఎప్పుడు చేతు లెత్తమం టే అప్పుడు టపీ మని....

వ్యాఘ్రేః మీకా శ్ర: వొద్దులే పాపం! జంబుకం వీళ్ళిద్దర్నీ గ్గీ అగ్గిపెట్టెలో పెట్టి పాడునూతిలో పడె య్యమను. తీసుకు పొండి.

జంబు: చిత్తం.... తీసుకుపోండిరా.

వ్యాఘ్రేః జంబుకం! మన రాజ్యంలో మేకలు ఎవరైనాగానీ వెంటనే శిక్షిం చాలి. లేకపోతే అవినీతి, అన్యాయం పెరిగిపోతున్నాయని ప్రజలు భయపడి పోతారు. ఆందోళన చేస్తారు తిరుగుబాటు ప్రారంభిస్తారు. త్వరగా కావియ్యి-ఇంకా ఎందరున్నారు ముద్దాయిలు?

జంబు: ఇంకెవరూ లేరు ప్రభూ! ఇదిగో ఈ గ్రామసింహం - మన ఊక గోదాముకి కాపలావాడు వీడు రెండు ఎముక ముక్కలు లంచం పుచ్చుకుని ఆ చిలకయ్యని ఒక్కరోజులో గోదాన్‌లో ఉండ నిచ్చాడు.

వ్యాఘ్రేః ఏమిరా శునకా! లంచం ఎందుకు పుచ్చుకున్నావ్?

గ్రా. సిం: చిత్తం. ఒక కాకికి ఒక్క రొట్టె ముక్కకూడా దొరక్కుండా ఇతర ఆ హారాలకి అన్నీ ఎగుమతి అయిపో తున్నాయి.

వ్యాఘ్రేః నోర్మూయ్! రొట్టె కాపోతే మరోటి తినాలి. నీ కిచ్చే జీతమంతా ఏం చేస్తున్నావ్? సారాకొట్లలో తగలేస్తు న్నావా? పొదుపు కావాలి, సర్దుకోవాలి. లంచం పుచ్చుకొంటావురా స్కౌండ్రల్! ఏం చిలకయ్యా లంచ మెందుకిచ్చావ్?

చిలకయ్య: ప్రభూ వర్షాల్లేక తిండానికి పండ్లు కాయలు కూడా లేవు. నిరుద్యోగిని. ఊకైనా తిని బతుకుదామనుకున్నాను.

వ్యాఘ్రేః ఊక నీకు తేలిగ్గా కన బడిందా! ఊకలోంచి. 'ధైర్యసంతోష్'

తృప్తా!! వీళ్లంతా ద్రోహులు విద్రో హులు!! వీళ్లని క్షమించడం మహాపాపం. ఈ మందంతట్నీ దివాణం వంటశాలకి మళ్ళించండి.


మేకలు: మేమే! ప్రభూ!

వ్యాఘ్రేః ఎన్నికలు కావాలేం మీకు! మా కడుపులో చూద్దురుగాని! ఇంకా చూస్తారేం లాక్కుపొండి!

"అక్కడితో కల అయిపోయిందిగానీ మన క్యూ ముందుకు జరిగిందో లేదో చూడండి." అన్నారు గుమాస్తాగారు.

"ముందుకి కాదు. వెనక్కి జరిగి నట్టుంది." అన్నారు ఎవరో.

"అవును." ఇంకెవరో బలపరిచారు.



మాత్రలు తయారు చేస్తున్నారని తెలీదా? జంబుకం! వీళ్ళిద్దర్నీ కలిపి గోనె సంచీలో కట్టండి. మన మురుగునీటి కాల్వలో పడె య్యండి! నెక్స్ట్.

జంబు: చిత్తం. చివరిగా ఈ మేకల్ని మంద ప్రభూ. తిండి చాలడం లేదనీ, పరిపాలన బాగులేదనీ చెవులు తెగి పోయేటట్టు కేకలు వేస్తున్నాయి. మళ్లీ ఎన్నికలు జరిపించి తమని సింహాసనం మీంచి దింపాలని 'కూ స్తున్నాయి.'

వ్యాఘ్రేః గ్రహ్యాం! గ్రుహాం! గ్రాం!! (ఇవి గర్జనస్వరాలు.) ప్రతీ వాడికి తిండి తిండి తిండి! గుప్పెడు గుప్పెడు చింతాకులు, చెమ్చాడు చెమ్చాడు గేదెపాలూ యిస్తూండగా యింకా అసం

కొలతలు చూశారు, కారణాలు వెతి కారు, కేకలు వేశారు. పెద్ద గొడవచేశారు. క్యూ చెదిరిపోయింది. అందరూ గుంపుగా దుకాణంచుట్టూ మూగారు. "ముందు నేను! నేను ముందు," వేల గొంతులు టపాకాయల్లా పేల్తున్నాయి. కొంతసేపు భరించిన తరువాత కొట్టు తలుపులు దభీ మని మూసుకున్నాయి! ఖాళీ సంచులన్నీ - బరువుమోయడం తప్పినందుకు హాయిగా నవ్వుతున్నాయి!!